# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.29.09.2018.**

## కాంట్రా బ్రాండ్ సిగరెట్లు అమ్ముతున్న షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి 12 మంది నిందితుల అరెస్ట్

***నిందితుల వద్ద నుండి సుమారు రూ.6.50 లక్షల విలువ కలిగిన సిగరెట్లు స్వాధీనం***

విజయవాడ నగర్ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమల రావు గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నగరంలో వివిద షాపులలో అనుమతి లేని సిగరెట్లు విక్రయిస్తున షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి కటిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈక్రమంలో భాగంగా ది.29.09.2018వ తేది టాస్క్‌ఫోర్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపిలు శ్రీ జి.రాజీవ్ కుమార్ మరియు శ్రీ మురళీధర్ గార్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలసి వన్‌టౌన్, అజిత్‌సింగ్ నగర్, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో అనుమతి లేని సిగరెట్లును అమ్ముతున్న షాపులపై వారి సిబ్బందితో దాడిచేసి 12 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి రూ.6.50 లక్షల వివువైన సిగరెట్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...విజయవాడ, టాస్కఫోర్సు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శివాలయం వీధిలో మూడు షాపులలో విక్రయిస్తున ముగ్గురు వ్యక్తులను.

అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లూనాసెంటర్ వద్ద రెండు షాపులలో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను.

సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుష్పాహోటల్ సెంటర్‌లో మరియు గోపాలరెడ్డి రోడ్డులలో గల షాపులలో విక్రిస్తున్న ఇద్దరు వ్యక్తులను.

కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగాగల షాపులో, మరియు రాణీగారి తోటలో నాలుగు షాపులలో విక్రియిస్తున్న ఐదుగురు వ్యక్తులను మొత్తంగా-12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చట్ట వ్యతిరేకమైన అనుమతి లేని ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే కాంట్రా బ్రాండ్ సిగరెట్లు సుమారు రూ.6.50 లక్షల విలువ చేసే ఫరేవర్-11,178, ఇండియా(10)-3,400, ప్యారీస్-40 సిగరేట్ బ్రాండ్ గల పెట్టెలను స్వాధీనం చేసుకుని సంబందిత పోలీస్‌స్టేషన్‌లలో నిందితులను అప్పగించడం జరిగింది.

వీరు అమ్ముతున్న కాంట్రా బ్రాండ్ సిగరెట్లు ప్రభుత్వంచే నిషేదించబడినవి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కట్టకుండా వీరు లాభాలను గడిస్తున్నారు. వీటిని తయారు చేయుటకు నాసిరకపు పొగాకును ఉపయోగించి ప్రైవేట్ వ్యక్తులు తాయురు చేస్తున్నారు. ఈ సిగరెట్ ప్యాకెట్‌లపై ప్రభుత్వంచే ముద్రించపడిన హెచ్చరిక సింబల్ లేకుండా తయారు చేసి పన్ను కట్టకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నేరుగా ప్రజలకు తీసుకుని వచ్చి విక్రయిస్తున్నారు. వీటివలన ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే నిషేధించబడినటువంటి సిగరెట్లను అమ్ముతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం :2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090 మరియు చేరువ నేర నియంత్రణ అవగాహన రథంకు గాని సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు తెలియజేశారు.

-- xx --